**173వ అధ్యాయం**

# ١٧٣ ـ بَابُ مَا يَدْعُو بِهِ إِذَا خَافَ نَاساً أَوْ غَيْرَهُمْ

# ప్రయాణంలో ఎవరయినా తమకు కీడు తలపెడతారేమోనన్న భయముంటే ఈ దుఆ చేసుకోవాలి

٩٨١ ـ عن أَبي موسى الأشعَرِيِّ رَضِيَ اللهُ عنهُ أنَّ رسولَ اللهِ كَانَ إِذَا خَافَ قَوْماً قَالَ: «اللَّهُمَّ إِنَّا نَجْعَلُكَ فِي نُحُورِهِمْ، وَنَعُوذُ بِكَ مِنْ شُرُورِهِمْ» رواه أبو داود، والنسائي بإسنادٍ صحيحٍ.

981. హజ్రత్ అబూ మూసా అష్అరీ (రజి) కథనం : దైవప్రవక్త (సల్లం) ఎవరయినా తమకు కీడు తలపెడతారేమోనన్న భయముంటే ఈ దుఆ చేసేవారు: "అల్లాహుమ్మ ఇన్నా నజ్అలుక ఫీ నుహూరిహిమ్ వ నవూజు బిక మిన్ షురూరిహిమ్." (దేవా! మేము నిన్ను వారి ముందుంచుతున్నాం. వారి కీడు నుండి నీ శరణు వేడుతున్నాం).

*(అబూ దావూద్, నసాయి - దీని ఆధారాలు దృఢమైనవి)*

*(సుననె అబూ దావూద్‌లోని నమాజ్ ప్రకరణం)*

## ముఖ్యాంశాలు

'నుహూర్' అనేది నహ్రకు బహువచనం. గొంతు దగ్గర కోయబడే చోటుని నహ్ర అంటారు. "మేము నీ సహాయాన్ని రక్షక కవచంగా భావిస్తున్నాం. ఈ అవిశ్వాసుల కుట్రల్ని నీవే మావైపు నుంచి వారిమీదకు తిప్పికొట్టాలి" అని పై ప్రార్థనకు భావం. ప్రయాణంలో శత్రువు బెడద ఎక్కువగా ఉంటుంది కనుక అలాంటి సమయంలో ఈ ప్రార్థనకు ప్రత్యేక ప్రాముఖ్యముంది.